జాతీయ స్థాయి అర్చరీలో విద్యార్థినికి కాంస్యం


శ్రీలక్ష్మి నయన

రాంగోపాల్‌పేట్: సీబీఎస్‌ఈ జాతీయ స్థాయి అర్చరీ పోటీల్లో (అండర్–14 రికర్వ్ రౌండ్) సికింద్రాబాద్‌లోని సెయింట్ ప్యాట్రిక్స్ పాఠశాలకు చెందిన విద్యార్థినికి కాంస్య పతకం దక్కింది. ఆదివారం కేరళలో ముగిసిన ఈ పోటీల్లో సెయింట్ ప్యాట్రిక్స్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న శ్రీలక్ష్మి నయన కాంస్య పతకం దక్కించుకుంది. ఆమె స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్‌కు ప్రాతినిధ్యం వహించడానికి దోహదపడుతుందని యాజమాన్యం అభిప్రాయపడింది.

నకిలీ జీహెచ్‌ఎంసీ విజిలెన్స్ అధికారి అరెస్టు

బౌద్ధనగర్: జీహెచ్‌ఎంసీ విజిలెన్సు అధికారిగా చెప్పుకొని ఓ మటన్ షాపు యజమాని బెదిరించి నగదు దొంగిలించిన వ్యక్తిని వారాసీగూడ పోలీసులు అరెస్టు చేశారు. వారాసీగూడ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి, డీఐ సురేందర్‌రెడ్డిలు తెలిపిన వివరాల ప్రకారం.. చంచల్‌గూడ ఎల్‌ఎస్ నగర్‌కు చెందిన గౌస్‌ఖాన్ అలియాస్ అఫ్తాబ్‌ఖాన్ (33) మటన్ షాపులో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. అక్కడ వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో జీహెచ్‌ఎంసీ విజిలెన్స్ అధికారి అవతారం ఎత్తాడు. అగస్టు 26న సాయంత్రం వైర్‌లెస్ సెట్‌ను తీసుకొని ముఖానికి మాస్క్ పెట్టుకొని రాంనగర్ వైఎస్ఆర్ పార్కు ప్రాంతంలోని మటన్ షాపుకు వెళ్లి తాను జీహెచ్‌ఎంసీ విజిలెన్స్ విభాగం అధికారినని బెదిరించాడు. దీంతో షాపు యజమాని నిందితుడికి భయపడి రూ.4300 నగదు ఇచ్చాడు. షాపు యజమాని ఇబ్రహీం ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసికున్న వారాసీగూడ పోలీసులు నిందితున్ని సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించారు. ఆదివారం వారాసీగూడ చౌరస్తాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారించగా అసలు విషయం చెప్పాడు. నిందితుడి నుంచి రెండు కత్తులు, రూ.4300 నగదు, ద్విచక్ర వాహనం, వైర్‌లెస్ సెట్‌ను స్వాధీనం చేసికున్నారు.

ఆత్మకథ పుస్తకం అందజేత

సికింద్రాబాద్: హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ తాను రచియించిన ఆత్మకథ పుస్తకాన్ని ఆదివారం పలువురు బీజేపీ నాయకులకు అందించారు. మహంకాళి జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి శారదామల్లేశ్, సికింద్రాబాద్ బీజేపీ నాయకులకు ఆయన అందించారు.

అభివృద్ధిలో వెల్ఫేర్ అసోయేషన్ల పాత్ర కీలకం

లాలాపేట: తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక జనరల్‌బాడి సమావేశం ఆదివారం అసోసియేషన్ కమ్యునిటీ హాల్‌లో నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డా. పి. మోహన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామ్‌చందర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన్ను తార్నాక వెల్ఫేర్ అసోసియేషన్, నాగార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థిగా ఏబీవీపీ నుంచి అంకితభావంతో పని చేస్తూ నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం తార్నాక వాసులకు ఎంతో గర్వకారణం అని కాలనీ సంక్షేమ సంఘాలు ప్రశంసించాయి. ఈ కార్యక్రమంలో డా. రామేశ్వర్‌రావు, జలేంధర్ రెడ్డి, న్యాయవాధి యమున, డా. లక్ష్మీనారాయణ, హుస్సేన్, హరికుమారి, నిరంజన్‌బాబు, స్వరూపారాణి, రవి శోభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గణపతి నిమజ్జనానికి శ్రీశైలంకు తరలిన బీజేపీ బృందం

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ మధురానగర్‌లో ప్రతిష్ఠించిన గణనాథుడి విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు ఉత్సవ నిర్వాహకులు ఆదివారం శ్రీశైలం డ్యామ్‌కు బయలుదేరారు. మధురానగర్‌లో స్థానిక బీజేపీ నాయకురాలు మేకల కీర్తిహర్షకిరణ్ నేతృత్వంలో ప్రతిష్ఠించిన విగ్రహం వద్ద ఐదు రోజుల వేడుకలు నిర్వహించారు. శ్రీశైలానికి బయలుదేరిన విగ్రహ ర్యాలీని మహంకాళి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎంపీపీ సత్యనారాయణ, సుజాత, హన్మంతు, భిక్షపతి, శ్యామ్, శ్రీనివాస్, నాగరాణి, యాదమ్మ, మమత పాల్గొన్నారు.

సంచార జాతుల అభివృద్ధికి కేంద్ర పథకాలు



ఉస్మానియా యూనివర్సిటీ: సంచార జాతుల అభివృద్ధికి జాతీయ స్థాయిలో బోర్డును ఏర్పాటు చేసి పథకాలను అమలు చేస్తున్నట్లు బీజేపీ రాజ్యసభ సభ్యులు డా.లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆదివారం ఓయూ దూరవిద్య కేంద్రం ఆడిటోరియంలో సంచార అర్ధ సంచార విముక్త జాతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విముక్త జాతుల దినోత్సవం జరిగింది. కార్యక్రమానికి రాజేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ ముఖ్యఅతిథిగా హాజరై సంచార కళా రూపాలు జీవన తత్వాలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఓయూ విశ్రాంత ప్రొ.నసుమాస స్వామి, రిటైర్ ఐఏఎస్ డా. దాసరి శ్రీనివాసులు, డా.సువర్ణ రావల్, ఎక్కా చంద్రశేఖర్ పాల్గొని ప్రసంగించారు.

ఏకదంత.. నువ్వే జగమంత..

ఏకదంతుడి సేవలో భక్తజనం పునీతులవుతున్నారు. వినాయక మండపాల వద్ద భజనలు, కీర్తనలు, అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాజకీయ ప్రముఖులు ఆయా మండపాల్లో కొలువుదీరిన గణనాథులను దర్శించుకున్నారు. పలుచోట్ల వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పలు చోట్ల వినాయకులను నిమజ్జనానికి తరలించారు.

–సికింద్రాబాద్/కంటోన్మెంట్/సనత్‌నగర్ జోన్ బృందం


ఐడీహెచ్ కాలనీలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడు


జెకకాలనీలో గణేషుడి పూజలో మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి


జెకకాలనీ కేవీఆర్ అపార్ట్‌మెంట్ గణనాథుడి సేవలో రాష్ట్ర యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు చక్రధర్‌యాదవ్


మోడల్‌కాలనీలో విద్యార్థుల సంగీతా విభావరి


వారాసిగూడలో బీజేపీ నాయకులు


సనత్‌నగర్ ఎస్సార్టీ 818లో వినాయక నిమజ్జనోత్సవంలో నిర్వాహకులు


లాలాపేట: తార్నాక చింతల్‌లో గణనాథుడి పూజలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకుడు బండ చంద్రారెడ్డి


సనత్‌నగర్: లింగయ్యనగర్ వినాయకుడి వద్ద అన్నదానం


వినాయకనగర్ సఫిల్‌గూడలో..


గొల్లకొమురయ్య కాలనీలో..


బన్సీలాల్‌పేట్: బండమైసమ్మనగర్‌లో..


మోండా మార్కెట్‌లో..


విఘ్నేశ్వర అసోసియేషన్ ఆధ్వర్యంలో..


అన్నదానం ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు


అమీర్‌పేటలో జరిగిన పూజలో భక్తులు


అడ్డగుట్ట: ఇంద్రలక్ష్మి నగర్‌లో అన్నదానం


చిల్డ్రన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


చిలకలగూడ : శ్రీనివాసనగర్ మణికంఠ ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లో..



చిలకలగూడ మున్సిపల్ మైదానంలో నిమజ్జన సందడి


గణపతిని నిమజ్జనానికి తరలిస్తున్న ఓ కుటుంబం




తాత్కాలిక నీటి కుంటలో వినాయక ప్రతిమను నిమజ్జనం చేస్తున్న దృశ్యం


బన్సీలాల్‌పేట్: బోయిగూడ డీ- బ్లాక్‌లో..


సనత్‌నగర్‌లో లంబోదరుడి సేవలో..


బేగంపేటలో కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి

రాజ్‌కుమార్‌గౌడ్ లేకపోవడం విచారకరం


సంతాప సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్: ప్రతిఒక్కరినీ ఆప్యాయంగా పలకరించే రాజ్‌కుమార్‌గౌడ్ మన మధ్య లేకపోవడం బాధాకరమని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ విచారం వ్యక్తం చేశారు. ఇటీవల గుండెపోటుతో మరణించి బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజ్‌కుమార్‌గౌడ్ సంతాపభ ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించారు. ఈ సభకు సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలే కాకుండా వివిధ నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులు, అభిమానులు, మిత్రులు హాజరై రాజ్‌కుమార్‌గౌడ్ చిత్రపటం వద్ద పూలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాజ్‌కుమార్‌గౌడ్ మృతితో మంచి మిత్రుడిని కోల్పోయానని బాధను వ్యక్తం చేశారు. అందరికీ సుపరిచితుడిగా, అజాత శత్రువుగా ఉన్న రాజ్‌కుమార్‌గౌడ్ మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. సెప్టెంబర్ 4న జలవిహార్‌లో నిర్వహించే రాజ్‌కుమార్‌గౌడ్ దశదినకర్మకు హాజరై నివాళులు అర్పించాలని కోరారు. అనంతరం ఆయన చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సంతాప సభలో నాయకులు తలసాని సాయికిరణ్‌యాదవ్, గజ్జెల నగేష్, కార్పొరేటర్ టి.మహేశ్వరిశ్రీహరి, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, కొలను బాల్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, వెంకటేషన్‌రాజు, హన్మంతరావు, శ్రీనివాస్‌గౌడ్, గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, సైకిలాట్ యాదవ్, బాలరాజ్‌యాదవ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లు ఐకమత్యంతో ముందుకెళ్లాలి


మాట్లాడుతున్న భూపతి

రాంగోపాల్‌పేట్: ముదిరాజ్ చిరకాలిక డిమాండ్‌లను నెరవేర్చుకునేందుకు ఐకమత్యంగా ముందుకు వెళ్లాలని అఖిల భారత కోలి (ముదిరాజ్) సమాజ్ నేషల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రొట్ట భూపతి పిలుపునిచ్చారు. ఆదివారం సికింద్రాబాద్ క్లాక్ టవర్ ప్రాంతంలోని పద్మిని హోటల్‌లో సమాజ్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కోలి ముదిరాజ్ సంఘం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో రాజకీయాలకు అతీతంగా ఉంటూ చురుకైన పాత్ర పోషిస్తుందని అన్నారు. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏ– లోకి మార్చాలనేది ప్రధాన డిమాండ్ అని దీని కోసం అందరం కలిసి కట్టుగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన రాష్ట్ర అధ్యక్షులు హన్మతరావు ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్‌లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు సమాజ్ బాధ్యత తీసుకుంటుందని అన్నారు. ప్రతీ ముదిరాజ్ ఒక సైనికుడిగా సంఘం కోసం పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంకట నారాయణ, కోశాధికారి రాందాస్, జాతీయ కార్యదర్శులు అందే బాపన్న, రావుల రాజేందర్, యాదగిరి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి సుదర్శన్, సబ్బా రాజేందర్ పాల్గొన్నారు.

హైడ్రా యాక్షన్ వాయిదా!

- వర్షాకాలం ముగిసేదాకా కూల్చివేతలు లేనట్లే • పరిహారం సొమ్ము అందాకే పనులు చేపట్టే అవకాశం


పికెట్ నాలా ఆక్రమణలను పరిశీలిస్తున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్, బోర్డు అధికారులు (ఫైల్)

కంటోన్మెంట్: కంటోన్మెంట్‌లో హైడ్రాయాక్షన్ ప్లాన్ వాయిదా పడింది. ఈ నెల మొదటి వారం నుంచే కంటోన్మెంట్ పరిధిలోని నాలాలు, చెరువుల ఆక్రమణలపై చర్యలు చేపట్టేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు. కంటోన్మెంట్ బోర్డు ఉన్నతాధికారులతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీలో నిర్ణయించారు. తదనుగుణంగా చర్యలకు కార్యాచరణ రూపొందించారు. ఈ పాటికే ప్యాట్నీ నాలా సమీపంలో కూల్చివేతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇక్కడ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి ఓ వైపు కోర్టుల ద్వారా అడ్డంకులు ఎదురవగా, మరో పక్క తాజా వర్షాలతో ఇబ్బందులు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో వర్షాకాలం ముగిసేంత వరకు తదుపరి చర్యలు తీసుకోవద్దని అధికారులు నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఓ పక్క కూల్చివేతలు కొనసాగుతుండగానే, మరో పక్క రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేపట్టాలని కూడా భావించారు. అయితే ఇందుకు నిధుల కొరత ఉంది. ఎలివేటెట్ కారిడార్‌లకు సంబంధించిన పరిహారం సొమ్ము అందితేనే కానీ నాలాల విస్తరణ, ఆధునీకరణ పనులు చేపట్టే అవకాశం లేదు. దీంతో వర్షాకాలం ముగిసి, పరిహారం సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేశాకే హైడ్రా- కంటోన్మెంట్ సంయుక్త కార్యాచరణ చేపట్టే అవకాశముందని బోర్డు ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

ప్యాట్నీ వద్ద కూల్చివేతలతో...

నగర వ్యాప్తంగా హైడ్రా ఏడాదిన్న నుంచే కూల్చివేతలు చేపట్టింది. అయితే పాలనా పరంగా రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో లేని కంటోన్మెంట్‌లో మాత్రం ఎలాంటి చర్యలు చేపట్టలేదు. అయితే కంటోన్మెంట్ పరిధిలోని పికెట్, హస్మత్‌పేట, ప్యాట్నీ నాలాల పరివాహక ప్రాంతాలు, రామన్నకుంట, తిరుమలగిరి చెరువులు చుట్టుపక్కల కాలనీల నుంచి పెద్ద సంఖ్యలో హైడ్రాకు ఫిర్యాదులు వెళ్లాయి. ఈ క్రమంలో నాలుగు నెలల క్రితం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్యాట్నీ నాలాను సందర్శించి, మరుసటి రోజు నాలాను ఆక్రమించి నిర్మించిన పలు భారీ నిర్మాణాలను కూల్చివేశారు. దీంతో పాటు బోర్డు ఉన్నతాధికారులతో కలిసి జేబీఎస్ సమీపంలోని పికెట్ నాలాతో పాటు ఇతరత్రా ప్రాంతాలను సందర్శించారు. రెవెన్యూ విభాగంతో కలిసి డ్రోన్ సర్వే నిర్వహించి ఆక్రమణలను గుర్తించారు.


కంటోన్మెంట్ బోర్డు కార్యాలయం

ఇక మొదలెడదామా అనుకునేలోపే..

పికెట్, ప్యాట్నీ, హస్మత్‌పేట నాలాల వెంబడి వేల సంఖ్యలో ఆక్రమణలు ఉన్నట్లు గుర్తించిన హైడ్రా, కంటోన్మెంట్ అధికారుల సంయుక్త కార్యాచరణకు రంగం సిద్ధం చేశారు. గత నెలాఖరులో హైడ్రా ప్రధాన కార్యాలయంలో హైడ్రా, కంటోన్మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించి ముహూర్తం ఖరారు చేశారు. ఆగస్టు మొదటి వారంలో కూల్చివేతలు మొదలుపెట్టాలని నిర్ణయించారు. ఇంతలోనే ప్యాట్నీ సెంటర్ సమీపంలోని కూల్చివేతలకు వ్యతిరేకంగా సదరు భవన నిర్మాణాల యజమానులు కోర్టును ఆశ్రయించి, తాత్కాలింగా బ్రేకులు వేశారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం మొదలుపెట్టగానే భారీ వర్షాలతో ప్యాట్నీ నాలాలో ప్రవాహం పోటెత్తింది. దీంతో నిర్మాణ పనులకు ఇబ్బందులు ఎదరయ్యాయి. దీనికి తోడు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి నిధుల సమస్య కూడా ఎదురైంది.

పరిహారం సొమ్ము అందాకే..

ఎలివేటెడ్ కారిడార్‌ల నిర్మాణం కోసం కంటోన్మెంట్ బోర్డుకు చెందిన 24 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించారు. ఇందుకు ప్రతిగా రూ.303 కోట్ల పరిహారం సొమ్మును రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. ఈ నిధులతో కంటోన్మెంట్‌లో నాలాల విస్తరణ, డ్రైనేజీ లైన్‌ల ఆధునికీకరణ చేపట్టేందుకు అనుమతులు ఇవ్వాలంటూ కంటోన్మెంట్ బోర్డు అధికారులు కేంద్రాన్ని కోరారు. ఇందుకు కేంద్రం అంగీకరించడంతో పరిహారం సొమ్ము కంటోన్మెంట్‌కు దక్కే అవకాశం కలిగింది. అయితే ఈ నిధులు ప్రత్యేకమైన 'ఎస్క్రో' అకౌంట్‌లో జమచేయాల్సి ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితేనే నాలాల విస్తరణ చేపట్టే అవకాశముంది. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్‌లో హైడ్రా కూల్చివేతలు ఇప్పట్లో లేనట్లేనని స్పష్టమవుతోంది.